దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
మంగళవారం , 14 - 4 -2026

## గాదె వాగు అటవీ ప్రాంతంలో అనుమానాస్పద ఘటన స్థానికుల్లో ఆందోళన



**తొలి సమయం కొత్తగూడ 13 ఏప్రిల్ 2026**
కొత్తగూడ మండలం గాదె వాగు అటవీ ప్రాంతం ప్రధాన రహదారి పక్కన మేకను హతమార్చి, తలమొండెం వేర్వేరుగా చేసిన అనుమానాస్పద ఘటన వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు మేక మొండాన్ని రోడ్డు పక్కన వదిలేసి, తలను తీసుకెళ్లినట్టు స్థానికులు తెలిపారు.ఘటన స్థలంలో పూజలు నిర్వహించినట్టుగా కనిపించే మరకలు ఉండటంతో, కొందరు వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దృశ్యాలను చూసిన వారిలో భయాందోళన నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆ మార్గం గుండా ప్రయాణించేందుకు ప్రజలు వెనుకంజ వేస్తున్నారు.సాంకేతికంగా ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాల ప్రభావం తగ్గకపోవడం ఆందోళనకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు.

## వద్ది భవితకు ఘన సన్మానం గుండం గ్రామానికి గర్వకారణం



**తొలి సమయం కొత్తగూడ 13 ఏప్రిల్ 2026**
గుండం గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు వద్ది భవిత విద్యలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రామానికి వన్నె తెచ్చింది. ఆమె మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాల ఆరెపల్లి (హన్మకొండ)లో చదువుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించింది.భవిత సాధించిన ఈ విశిష్ట ఫలితాన్ని గుర్తించి గ్రామ పెద్దలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.భవిత తల్లిదండ్రులు వద్ది సోమయ్య, వద్ది రామ తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.సన్మాన కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్, బొల్లం సంపత్, లక్కకుల రాజు, కొట్టె సోమయ్య, కోరనాసి గోపాల్, మైదం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ బునియాదిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం




**తొలి సమయం పెబ్బేరు ఏప్రిల్ 13**
పీఎం శ్రీ బునియాదిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టికార్యక్రమంలో. పాఠశాల విద్యార్థులు తెలంగాణ ,హర్యానారాష్ట్రాలకు చెందిన సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలు కార్యక్రమంలో ప్రదర్శించారు. తెలంగాణ మరియు హర్యానా రాష్ట్రాల ఉమ్మడి సాంస్కృతిక పాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. జాతీయ సమైక్యత పెంపునకు ఉద్దేశించిన కార్యక్రమం ఏక్ భరత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమంఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు నాగశేషు గారు మాట్లాడుతూ 2015, అక్టోబర్ 31 న దేశ ప్రధాన మంత్రి వివిధ రాష్ట్రాల సాంస్కృతిక, ఆహార వైవిధ్యాలను గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వం పెంపొందించడానికి ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్ గారు కీర్తి, రంజిత,అనురాధ గార్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బాలికకు తీవ్ర గాయాలు మాసంపల్లిలో భయాందోళన ఘటన



**తొలి సమయం కొత్తగూడ 13 ఏప్రిల్ 2026**
కొత్తగూడ మండలం మాసంపల్లి గ్రామంలో విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లావుడియా కావ్య శ్రీ (తండ్రి: లావిడియా వాగా) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడింది.ఇంటి భవనం పై ఆడుకుంటున్న సమయంలో సమీపంగా ఉన్న మెయిన్ కరెంట్ వైర్‌ను ఆమె తాకడంతో ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.వెంటనే స్పందించిన గ్రామస్థులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, ఆమెను తక్షణం ఆసుపత్రికి తరలించారు. మొదటగా కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. విద్యుత్ లైన్ల సమీపంలో పిల్లలు ఆడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.